వైఎస్‌ఆర్‌సీపీలో నియామకాలు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా అనుబంధ విభాగ కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. వివరాలిలా ఉన్నాయి.

జిల్లా రైతు విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా పి.ఓబుల్‌రెడ్డి (మైదుకూరు), ఆర్ఎల్‌వీ ప్రసాద్‌రెడ్డి (పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా పి.మహేశ్వర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఇ.నాగసుబ్బారెడ్డి (బద్వేలు), డి.పద్మనాభరెడ్డి (మైదుకూరు), ఎం.సుధీర్‌కుమార్ (జమ్మలమడుగు), వై.శివారెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా చిన్న నారాయణరెడ్డి (కమలాపురం), డి.భాస్కర్‌రెడ్డి (ప్రొద్దుటూరు), కె.రమణారెడ్డి (బద్వేలు), ఎం.మహేశ్వర్‌రెడ్డి (మైదుకూరు), ఎస్.పద్మనాభరెడ్డి, యు.రఘురామిరెడ్డి(జమ్మలమడుగు), మస్తాన్‌రెడ్డి (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చంద్ర ఓబుల్‌రెడ్డి (కమలాపురం), ఎం.పాలకొండారెడ్డి, కె.చంద్రయ్య (ప్రొద్దుటూరు), డి.రాజశేఖర్‌రెడ్డి, వి.కృష్ణారెడ్డి (బద్వేలు), పి.లక్ష్మిరెడ్డి (మైదుకూరు), ఎల్ఎస్ కృష్ణారెడ్డి, జి.ద్వారకనాథరెడ్డి (పులివెందుల), పి.శ్రీకాంత్‌రెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి (జమ్మలమడుగు)లు నియమితులయ్యారు.

జిల్లా ఎస్సీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా యు.సంజీవరాయుడు (కడప), వై.నందకుమార్ (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా పి.శ్రీనివాసులు(కమలాపురం), పి.చిట్టిబాబు (జమ్మలమడుగు), టి.చిన్న సంజన్న (ప్రొద్దుటూరు), ఏసోబు (పులివెందుల), బి.నాగరాజు(కడప), కార్యదర్శులుగా ఎస్.రామయ్య (కడప), బి.చిన్ని (కమలాపురం), ఎం.గంగయ్య (బద్వేలు), జె.శంతురాజు (మైదుకూరు), ఎం.సుధాకర్ (ప్రొద్దుటూరు), సి.ప్రసాద్ (జమ్మలమడుగు), పి.వెంకటయ్య (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జె.రమణ, ఎం.ఓబులేశు, దేవరాజు (కడప), తిరుపాల్, ఎం.జయరాములు (బద్వేలు), జె.నగేష్, టి.రాజశేఖర్ (కమలాపురం), జె.ఆనందరావు (మైదుకూరు), ఎస్.నవీన్, డి.సంతోష్‌కుమార్ (ప్రొద్దుటూరు), కె.భరత్ (జమ్మలమడుగు), యు.రమేష్, డి.వెంకటేశ్వర్లు (పులివెందుల)లు నియమితులయ్యారు.

జిల్లా సోషల్ మీడియా విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్‌కే ముదస్సర్, బి.చిన్న ఓబయ్య (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.రుద్ర (బద్వేలు), డి.సురేంద్రారెడ్డి (ప్రొద్దుటూరు), జి.జీవన్ (కడప), ఎస్.కిశోర్‌రెడ్డి (మైదుకూరు) కృష్ణగోపాల్‌రెడ్డి (కడప), కార్యదర్శులుగా ఎం.పవన్‌కుమార్ (పులివెందుల), ఎస్.విజయచంద్ర మౌళి (బద్వేలు), ఎస్‌కే అక్రమ్ (జమ్మలమడుగు), ఎల్.రాజు (ప్రొద్దుటూరు), హెచ్.హసన్‌బాషా, ఓ.సిద్దయ్య (జమ్మలమడుగు), కె.సుదర్శన్ (పులివెందుల), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.సిద్దయ్య , బిలాల్ ముల్లా (పులివెందుల), ఎస్.ఉపేంద్రారెడ్డి, కె.బద్రినాథ్, బి.గురుమహేంద్ర (బద్వేలు), డి.గురుప్రసాద్, డి.మేతనల్లి, ఎం.రాముడు (జమ్మలమడుగు), ఎం.సురేష్, ఎం.అనిల్‌కుమార్‌రాజు (ప్రొద్దుటూరు), సొహైల్, ఎం.భాస్కర్, ఎం.వెంకటేశ్ (కడప), వెంకట్‌కుమార్, రవికుమార్ (మైదుకూరు) నియమితులయ్యారు.

జిల్లా ఎస్టీ విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా దాసరి వెంకటేశ్ (కమలాపురం). కె.వెంకట శ్రావణ్‌కుమార్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా ఇ.సుధాకర్ (ప్రొద్దుటూరు), చందు (మైదుకూరు), సి.చంద్రశేఖర్ (కడప), ఎం.కృష్ణానాయక్ (జమ్మలమడుగు), బి.తిరుపాల్‌నాయక్ (బద్వేలు), కార్యదర్శులుగా బి.మల్లికార్జున (కమలాపురం), ఎం.మురళీనాయక్ (ప్రొద్దుటూరు), శ్రీనివాసులు (మైదుకూరు), వి.రాజేష్ (కడప), ఎం.లక్ష్మయ్య (బద్వేలు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.కృష్ణానాయక్ (జమ్మలమడుగు), కేవీఎస్ చలపతి (పులివెందుల), జగన్నాథం సురేష్, వి.శ్రీనివాసులు (కమలాపురం), వై.సుధాకర్, అంజినాయక్ (ప్రొద్దుటూరు), ఎస్.శ్రీను (మైదుకూరు), ఎం.కేశవనాయక్, ఆర్.శివశంకర్, సతీష్ నాయక్ (జమ్మలమడుగు), వి.రవితేజ, ఎం.సుమిత్రనాయక్, వెంకట సుబ్బయ్య (కడప), ఎం.రామ్మోహన్, జగన్నాథం అంజయ్య (బద్వేలు), ఎం.సుధాకర్‌నాయక్, బి.శ్రీను నాయక్ (పులివెందుల) నియమితులయ్యారు.

జిల్లా వాణిజ్య విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎస్.మహమ్మద్ రఫీ (ప్రొద్దుటూరు), హిదాయతుల్లా (కడప), ప్రధాన కార్యదర్శులుగా బి.సుధాకర్ (కమలాపురం), జి.వెంకట సుబ్బయ్య (బద్వేలు),పి.శ్రీనాథ్‌రెడ్డి, పి.గిరిధర్‌రెడ్డి (జమ్మలమడుగు), ఇ.వీరారెడ్డి (పులివెందుల), కార్యదర్శులుగా కె.సుబ్బారెడ్డి, ఎ.చిన్ననాగిరెడ్డి (మైదుకూరు), ఆర్ఎస్ రమేష్ (పులివెందుల), ఈశ్వరయ్య (కమలాపురం), షేక్ హనీఫ్ (ప్రొద్దుటూరు) డి.ఓబయ్య (బద్వేలు), హఫీజుల్లాఖాన్ (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లక్ష్మిరెడ్డి, గణేష్ (కమలాపురం), డి.శేఖర్‌రెడ్డి, షేక్ జమాల్‌వలీ (ప్రొద్దుటూరు), కె.రాంప్రసాద్, ఇస్మాయిల్, గోరు (కడప), బి.సుమన్‌కుమార్ (జమ్మలమడుగు), ముల్లా జిలానీ, జి.సంపత (పులివెందుల) నియమితులయ్యారు.

జిల్లా వలంటీర్ల విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా షేక్ ఆసీఫ్ (ప్రొద్దుటూరు), రిజ్వాన్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా మధుసూదన్‌రెడ్డి (పులివెందుల), ఫయాజ్ అహ్మద్ (కడప), బి.రెడ్డెన్న (కమలాపురం), షేక్ షామీర్‌బాషా (జమ్మలమడుగు), కార్యదర్శులుగా ఎ.వెంకటేశ్వరరెడ్డి (బద్వేలు), శ్రీనివాసులురెడ్డి (పులివెందుల), యు.రాజేష్ (కడప), ప్రసాద్‌రెడ్డి (కమలాపురం), ఎస్.ప్రసాద్‌రెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్.రమేష్‌రెడ్డి, ఎ.శివారెడ్డి (బద్వేలు), ఇ.పవన్‌కుమార్, ఎస్.విష్ణువర్ధన్ (పొద్దుటూరు), ఆర్.విద్యాసాగర్‌రెడ్డి, ఎస్.షామీర్‌బాష (పులివెందుల), షేక్ అబ్దుల్ ఖాదర్, హబీబుల్లా, దేవ్‌కుమార్ (కడప), శ్రీను, సుధాకర్‌రెడ్డి (కమలాపురం), పి.మదన్ మోహన్ (జమ్మలమడుగు)నియమితులయ్యారు.

జిల్లా చేనేత విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా కె.నాగమల్లేష్ (కమలాపురం), ప్రధాన కార్యదర్శులుగా డి.ఈశ్వరయ్య (పులివెందుల), ఎ.నాగరాజు (కడప), సి.శ్రీనివాసులు (జమ్మలమడుగు), చెన్నరాయుడు (బద్వేలు), పి.జితేంద్ర (మైదుకూరు), కార్యదర్శులుగా కె.రామసుబ్బయ్య (ప్రొద్దుటూరు), ఎస్.శ్రీనివాసులు (కడప) కె.నారాయణస్వామి (పులివెందుల), వై.గోపాలకృష్ణ (జమ్మలమడుగు), యు.రవిచంద్ర (కమలాపురం), జి.నారాయణ (మైదుకూరు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.శ్రీను, పి.రామచంద్ర, ఎం.నాగభూషణం (ప్రొద్దుటూరు), కె.శ్రీనివాసులు, డి.శ్రీరాములు (పులివెందుల), పి.సుబ్బరాయుడు (జమ్మలమడుగు), ఎం.రామాంజనేయులు, కె.శివప్రసాద్ (కమలాపురం), జె.వెంకట రమణ, ఎ.రంగయ్య (బద్వేలు), బి.శ్రీను (మైదుకూరు)లు నియమితులయ్యారు.

జిల్లా యువజన విభాగ కమిటీ

ఉపాధ్యక్షులుగా ఎం.సందీప్ (ప్రొద్దుటూరు), పి.రహమతుల్లా ఖాన్(పులివెందుల), ప్రధాన కార్యదర్శులుగా ఎం.వీరప్రసాద్‌రెడ్డి (మైదుకూరు) ఎం.సాహైల్‌ఖాన్ (కడప), నాగసుబ్బారెడ్డి (కమలాపురం), కె.ప్రసాద్ (బద్వేలు), వి.రాఘవేంద్రారెడ్డి (జమ్మలమడుగు), కార్యదర్శులుగా సాయి శేఖర్‌రెడ్డి (కమలాపురం), టి.వెంకటరెడ్డి (మైదుకూరు), సి.వెంకట్ (ప్రొద్దుటూరు), షేక్ మౌలాలి (కడప), ఎల్.రామాంజనేయులురెడ్డి (పులివెందుల), షేక్ జాపర్ (బద్వేలు), జి.శివకుమార్‌రెడ్డి (జమ్మలమడుగు), ఎగ్జిక్యూటివ్‌మెంబర్లుగా చల్లా సునీల్‌కుమార్, ఎస్.లక్ష్మిరెడ్డి (పులివెందుల), ఎ.మురళీకృష్ణ, డి.చంద్రకాంత్, ఎస్.పీరుల్లా, ఎస్.శివశంకర్, ఎస్.శ్రీనివాసులు (కడప),ఎస్.మహమ్మద్ అర్షద్, బి.జగదీష్‌రెడ్డి (బద్వేలు), ఎస్.మహమ్మద్ సలీం, ఎస్.మహేశ్వర్‌రెడ్డి (కమలాపురం), ఫణి,యల్లారెడ్డి (మైదుకూరు), టి.బాలాజీ నివాస్, పి.సుమన్‌కుమార్‌రెడ్డి (ప్రొద్దుటూరు), ఎస్.కిరన్‌కుమార్‌రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, మహమ్మద్ హనీఫ్(జమ్మలమడుగు) నియమితులయ్యారు.

వైఎస్సార్ టీయూసీ కమిటీ

జిల్లా ఉపాధ్యక్షులుగా కేఎం నూరుల్లా షరీఫ్ (కడప), పి.వలీవర్ (మైదుకూరు), ప్రధాన కార్యదర్శులుగా ఎస్.ఇబ్రహీం మేహా (కడప), డి.వెంకటసుబ్బయ్య(బద్వేలు), డి.రమణారెడ్డి (జమ్మలమడుగు), పి.ఉమామహేష్ (ప్రొద్దుటూరు), జి.చిట్టిబాబు (కమలాపురం), సి.బాలాజీ (పులివెందుల), కార్యదర్శులుగా ఎస్.అనితకుమారి (కడప), బి.చలపతి (పులివెందుల), జి.రాజారత్నం (కడప), అక్బర్‌బాష (ప్రొద్దుటూరు), వై.జగన్‌మోహన్‌చారి (బద్వేలు), జి.లింగారెడ్డి (కమలాపురం), డి.వెంకటరావు (కడప), ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాలాజీ, సిద్దయ్య (ప్రొద్దుటూరు), ఎస్.మహమ్మద్ ఉమర్, జి.అన్నయ్య, ఎస్‌కే నాగూర్ షరీఫ్ (బద్వేలు), టి.సోమశేఖర్‌రెడ్డి, సయ్యద్ యూసుఫ్‌బాషా, టి.శ్రీధర్ (కడప), ఎం.నాగేశ్వరరావు, వి.వెంకటేశ్, జి.మల్లికార్జున, కె.నాగభూషణం, బి.రామాంజనేయులు (పులివెందుల), పి.వెంకట సుబ్బారెడ్డి, కె.ఇమాంబాషా(మైదుకూరు) నియమితులయ్యారు.

క్లుప్తంగా

నేడు బి.మఠంకు కలెక్టర్ రాక

బ్రహ్మంగారిమఠం : మండలంలో అభివృద్ధి పనుల కోసం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కలెక్టర్ శ్రీధర్ హాజరవుతున్నట్లు టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు సి.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మల్లేపల్లె పంచాయతీ ఎద్దులాయపల్లెదగ్గర నోదయ పాఠశాల భవనాలకు కేటాయించిన దాదాపు 20 ఎకరాలు భూమిని పరిశీలిస్తారు. అనంతరం తోట్లపల్లె దగ్గర నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాగురుకుల బాలుర పాఠశాలకు మౌలిక వసతుల కోసం పరిశీలిన, బ్రహ్మంగారిమఠంలో శ్మశానం కోసం కేటాయించిన 10 ఎకరాలకు ప్రహరీ నిర్మాణ పరిశీలిస్తారు. అనంతరం స్వామి దర్శనం ఉంటుందని తెలిపారు.

వైద్యరంగాన్ని మెరుగుపరచాలి



వరుణ్‌కుమార్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే, శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు : వైద్య రంగానికి విలువైన సూచనలు, సలహాలిచ్చి మరింత మెరుగుపరచాలని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కోరారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యుడిగా నియమితులైన డాక్టర్ టీడీ.వరుణ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులురెడ్డి వరుణ్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. వక్తలు మాట్లాడుతూ జిల్లాలో పాలకమండలికి ఎంపికై న తొలి వైద్యుడు వరుణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంకాల్ కొండయ్య, గంగాధర్, జనార్దన్‌రెడ్డి, శెట్టిపల్లె రవిశంకర్, మధుసూదన్, డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, శివశంకర్‌రెడ్డి, కోటా ఓబుళరెడ్డి, భజరంగ్ దళ్ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటన



పార్టీ నాయకులతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల : మండలంలోని దాసరిపల్లెలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పర్యటించారు. శ్రీ సీతాలక్ష్మణ హనుమత్సమేత రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 41 రోజులయిన సందర్భంగా దాసరిపల్లెలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం బాషా, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లె నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణరెడ్డి, కలసపాడు జెడ్పీటీసీ గురివిరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మస్తాన్ పాల్గొన్నారు.

నివాళి



రోశయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

పోరుమామిళ్ల : పోరుమామిళ్లకు చెందిన పార్టీ నేత కొప్పరపు నారాయణ మామ దరిశి రోశయ్య శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి రోశయ్య మృతదేహానికి నివాళి అర్పించారు. వారి వెంట నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరి రాళ్లపల్లె నరసింహులు, పార్టీ నాయకులు ఉన్నారు. అలాగే రోశయ్య మృతదేహాన్ని సందర్శించి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త ఎస్. విశ్వనాథరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట గంగనపల్లె సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చట్టంలో వృద్ధులకు భద్రత

కడప అర్బన్ : చట్టంలో వృద్ధులకు భద్రత ఉందని, వేధింపులకు గురైన వారంతా న్యాయం పొందవచ్చునని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా స్థానిక చౌడమ్మ ఓల్డేజ్ హోం, బృంద ఓల్డ్ ఏజ్ హోమ్‌లలో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వృద్ధులను విడిచిపెట్టినా, పరిత్యాగం చేసే విధంగా వ్యవహరించినా శిక్షార్హులన్నారు. వేధింపులకు గురైన వృద్ధులు న్యాయ సేవల కోసం ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కడప, రాజంపేట, జమ్మలమడుగు పట్టణాల్లో ఆర్డీఓ కార్యాలయాల్లో ట్రిబ్యునళ్లు ఉన్నాయన్నారు. అప్పిలేట్ అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14457 అంశాలపై అవగాహన కలిగించారు.

తప్పులను ప్రశ్నిస్తే కేసులు పెడతారా..?

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సోషల్ మీడియాలో పోస్టును చూపుతున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : తప్పులను ఎత్తి చూపినందుకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తీవ్ర ఆగ్రహానికి, ఆవేశానికి గురయ్యారని, భాషపై పట్టు కోల్పోయి 85 ఏళ్ల వయసులో నా వెంట్రుక పీక్కుంటావా అని మాట్లాడటం సమంజసమో కాదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. తన స్వగృహంలో విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ అసభ్యకర, సంస్కారహీనమైన మాటలు మాట్లాడడం తగదన్నారు. రెండు రోజుల కిందట టూటౌన్ పోలీసులు ఏడో వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి బండారు శ్రీనాథ్‌తోపాటు మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారని, ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు ఎమ్మెల్యే వరద వైఎస్సార్‌సీపీ కార్యకర్త వంశీపై కేసు నమోదు చేయించారన్నారు.

ఏడాదిలో ఎందుకు అరికట్టలేకపోయారు

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా తాను మట్కా నిర్వహిస్తున్నానని, గుట్కా వ్యాపారులు తనవారేనని, ఇసుక అమ్ముకుంటున్నానని, భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నానని, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నామని ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ప్రచారం చేశారని రాచమల్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వీటన్నింటిపై ఉక్కు పాదం మోపుతానని ఎమ్మెల్యే పల్కిన ప్రగల్భాలు ఏమైపోయాయని ప్రశ్నించారు. రాజన్న భోజనం క్యాంటీన్ నిర్వహణపై కూడా విమర్శలు చేశారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదయినా ప్రొద్దుటూరులో విచ్చల విడిగా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. టీడీపీ కార్యకర్తలు ఇసుక అమ్మడం లేదా? బియ్యం అమ్మడం లేదా? అని ప్రశ్నించారు. 19వ వార్డు టీడీపీ కౌన్సిలర్ మునీర్‌ను మట్కా కేసులో పోలీసులు అరెస్టు చేశారని, మూడో వార్డు కౌన్సిలర్ రామాంజనేయులరెడ్డిని అక్రమ రేషన్ బియ్యం తరలింపు కేసులో అరెస్టు చేశారన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన స్థలంలో మీకు ఎలా వాటా వస్తుందని రాచమల్లు ప్రశ్నించారు. సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ప్రభుత్వం నుంచి అనుమతి మంజూరు చేయించి అందులో స్థలం వాటాగా తీసుకున్నారన్నారు. విజయవాడలో బ్రాహ్మణుడైన ఆడిటర్‌ను స్థలం కోసం హత్య చేయించింది మీరు కాదా.. వన్ ప్లస్ వన్ డబుల్ ధమాకా పేరుతో డబ్బులు తీసుకుని సకాలంలో తిరిగి చెల్లించారా అని ప్రశ్నిం చారు. ఎస్ఎస్ మాల్‌లో పెట్టుబడులు పెట్టిన వారి పరిస్థితి ఎలా ఉందో తెలియదా అన్నారు. నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి వెంచర్‌పై విమర్శలు చేసి ఇప్పుడు సర్దుబాటు చేసుకున్న విషయం తెలియదా అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కాంట్రాక్టర్ రవి యాదవ్ నిర్వహిస్తున్న అపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఎమ్మెల్యే వరద మనువడు అమల్‌రెడ్డి ఫోర్జరీ సంతకాలతో రూ.50 కోట్లు వసూలు చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు, నాగులపల్లెతోపాటు ప్రకాశం జిల్లా వాసులు ఇందులో మోసపోయారని తెలిపారు. 2019లో టీడీపీ టికెట్ ఇవ్వనపుడు బొచ్చులో టీడీపీ అని విమర్శించిన ఎమ్మెల్యే, ఇప్పుడు అదే పార్టీలో ఉంటూ తన వెంట్రుక పీకలేరని అంటున్నారని విమర్శించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, అరుణ, రాగుల శాంతి, సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు చౌడం రవిచంద్ర, అంజి, బలిమిడి చిన్న రాజు, బీఎన్ఆర్, వెంకటేష్, రామమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

రతనాల వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాత మార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రం రోజు కావడంతో వేకువ జామున శ్రీదేవి, భూదేవి సమేత రతనాల వెంకటేశ్వర స్వామి, లలితాదేవి ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం మహిళలు ఆలయానికి చేరుకుని పసుపు, కుంకుమతో సామూహికంగా కుంకుమార్చన చేశారు. విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణం, భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



ప్రత్యేక అలంకరణలో రతనాల వెంకటేశ్వరస్వామి

ఆధునిక తెలుగు కవిత్వానికి చిరునామా

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆధునిక తెలుగు సాహిత్యానికి చిరునామా మహాకవి శ్రీశ్రీ అని ప్రముఖ సాహితీ వేత్త జింకా సుబ్రహ్మణ్యం తెలిపారు. శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా స్థానిక జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆధునిక అభ్యుదయ భావాలకు శ్రీశ్రీ పునాది వేశారన్నారు. మహాప్రస్థానం రచన ద్వారా తెలుగు సాహిత్యానికి కొత్త పుంతలు తొక్కించారని కొనియాడారు. విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ సామాన్య జనం కోసం కవిత్వాన్ని జన భాషలో రాసిన శ్రీశ్రీ ప్రజాకవి అని తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ శ్రీశ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకుడు ఆరవేటి చంద్రశేఖర్, పుత్తూరు వెంకటసుబ్రహ్మణ్యం, పీవీ రామారావు, సహదేవుడు, సారథి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జింకా సుబ్రహ్మణ్యం

‘తల్లికి వందనం’లో కోతలు విధించడం తగదు



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని

బద్వేలు అర్బన్ : తల్లికి వందనం పథకంలో నిబంధనల పేరుతో కోతలు విధించడం దారుణమని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.చిన్ని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని ఎటువంటి నిబంధనలు లేకుండా చదువుకునే ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో రూ.2.50 లక్షలు, పట్టణాల్లో రూ.3 లక్షలు లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటికి తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. అలాగే స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హామీలో రూ.15000 ఇస్తామని చెప్పి ఇప్పుడు 13వేలు జమ చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకు మించిన షరతులు విధించి కోత పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయాలని లేని పక్షంలో ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఆదిల్, రూరల్ అధ్యక్షులు ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా యాక్టివిస్టుపై కేసు నమోదు

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్టు వంశీరెడ్డి అలియాస్ సర్దార్‌పై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. టూటౌన్ పరిధిలో మట్కా నిర్వహిస్తూ టీడీపీ నాయకుడు, 7వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసిన బండారు శ్రీనాథ్‌తోపాటు మరో ఏడుగురు పోలీసులకు పట్టుబడ్డారు. వారిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇదే విషయాన్ని వంశీరెడ్డి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీనిపై ఏకే రోడ్డుకు చెందిన కామనూరు రాజేష్ ఫిర్యాదు చేయడంతో వంశీరెడ్డిపై శనివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

చాపాడు : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సోమవారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మైదుకూరు విద్యుత్ శాఖ సబ్ డివిజనల్ అధికారి జే.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఇక్కడ పని చేసిన ఓ విద్యుత్ అధికారి మోసపూరిత చర్యల కారణంగా నష్టపోయిన బాధిత రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామన్నారు. మండల పరిధిలోని బాధిత రైతులు ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఫిర్యాదులు చేసి వివరాలు అందజేయాలని డీఈఈ కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేయించుకున్న ఎస్ఐ ధనుంజయ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీనివాసనగర్ జీవ సజ్యోతి పాఠశాల, మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షుడు ముక్తియార్, హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్లు రాజశేఖర వర్మ, హరీష్‌బాబు, ఎల్ఎస్.రెడ్డి, నాగశేఖర్‌రెడ్డి వైద్య శిబిరంలో రోగులకు ఈసీజీ, టుడీ ఎకో, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ ధనుంజయ, మైనారిటీ నాయకులు బొల్లవరం బాషా, అలీఅక్బర్, ఎండీ అయూబ్‌ఖాన్, మాబు సాహెబ్, ఖలీల్, ఎస్ఎం బాషా, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గుడి శుభ్రత

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో ఆదివారం సాయంత్రం ప్రొద్దుటూరు స్వచ్ఛంద సంస్థకు చెందిన నిర్వాకులు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో బడి, గుడి శుభ్రతలో భాగంగా గుడిని శు భ్రం చేశారు. గుడిని పూర్తిగా శుభ్రత చేసిన తరువాత స్వామి దర్శనం చేసుకున్నారు. మఠం మేనేజర్ ఈశ్వరాచారి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నవారికి ప్రసాదాలు అందించారు.

మంచి అలవాట్లతో గుండె జబ్బుల నివారణ



గుండె పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : జీవనశైలిలో మంచి అలవాట్లు నేర్చుకుంటే గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చని డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, శారీరక శ్రమతో శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని సాధారణంగా ఉంచుకోవచ్చన్నారు. నెహ్రూరోడ్డులోని లక్ష్యా హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్టు పాతకోట శ్రీనాథ్‌రెడ్డి వివిధ రకాల గుండె జబ్బులతో బాధ పడుతున్నవారికి పరీక్షలు చేశారు. 24 మందికి ఉచితంగా ఈసీజీ, ఏడుగురికి గుండె స్కానింగ్ చేశారు. అలాగే డాక్టర్ హరిత కంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ ఆదివారం పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా గుండె, కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరుకావాలి

మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

చాపాడు : జిల్లా కేంద్రమైన కడపలో సోమవారం నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశానికి మైదుకూరు నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజంపేట రోడ్డులో గల మేడా కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10గంటల నుంచి జరుగనున్న ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని, వైఎస్సార్‌సీపీ పూర్వపు వైభవం తీసుకువచ్చేందుకు చేపట్టాల్సిన కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

సమావేశం అనంతరం కార్యకర్తలకు భోజన ఏర్పాటు చేశారని, నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ వర్గీయులందరూ హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

సాహిత్య సేవలకు ఐకాన్ అవార్డు



ఐకాన్ అవార్డు అందుకుంటున్న డాక్టర్ ఎం.ప్రభాకర్

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, కవి డాక్టర్ ఎం.ప్రభాకర్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ 2025 ఐకాన్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సాహిత్య, రచనా రంగంలో చేసిన సేవలకు గానూ ఎం.ప్రభాకర్‌కు ఐకాన్ అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. జననం, జీవనం, మరణం, తృతీయ ప్రకృతి, ఆలయ నిఘూడ రహస్యాలు, వీరులు, వైద్యులు, విద్వాంసులు, అయోధ్య వంటి 18 పుస్తకాలను ప్రభాకర్ రచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు, పి.మధుకరస్వామి, రామదాసు, తేజవత్, అంజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

రాజుపాళెం : గ్రామాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్‌బాషా అన్నారు. మండలంలోని వెలవలిలో సర్పంచ్ మహబూబ్‌బాషాను ఆయన కలిసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, రషీద్, నన్నేబ, అబ్బాస్, ఖలందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణ వైభోగమే!

కడప కల్చరల్ : శ్రవణా నక్షత్రం సందర్భంగా దేవుని కడప లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష అభిషేకాలు చేసి అలంకరించారు. అనంతరం ప్రత్యేక పీఠంపై కొలువుదీర్చి కల్యాణ క్రతువు నిర్వహించారు. అర్చకులు స్వామి పక్షాన అమ్మవారి గళ సీమలో మహామంగళ సూత్రాలను అలంకరించారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ప్రజా సేవలో ముందుంటాం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

రాజుపాళెం : ప్రజా సేవ చేసేందుకు రోటరీ కంటి ఆసుపత్రి, రోటరీ క్లబ్ ముందుంటాయని రోటరీ గవర్నర్ సాధు గోపాల కృష్ణ అన్నారు. మండలంలోని తొండలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రాజారామ్మోహన్ రెడ్డి, సుజాత, సమిత, వెంకటేష్, సత్య ప్రవీణ్‌కుమార్, మానస రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది సహకరించారు. 150 మందికి కంటి పరీక్షలు చేయగా.. 80 మందికి శస్త్ర చికిత్సలు అవసరమైనట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి, హెచ్ఎం లక్ష్మినారాయణరెడ్డి, షరీఫ్, బాల సూర్యరావు, బాల సూర్యారావు, మల్లికార్జున, రామకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణబాబా పాల్గొన్నారు.